## విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్

**పత్రికా ప్రకటన** **తేది.08-04-2017.**

# ఈవ్‌టీజర్స్‌పై మహిళా రక్షక్ బృందాల కొరడా

నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్దేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ శాఖ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఈవ్‌టీజింగ్ ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. అనంతరం పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించి వారికి కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో జనవరి 27 నుండి ఇప్పటివరకు (ది.07.04.2017) వరకు విజయవాడ లోని వివిధ ప్రదేశాలైన కొండపల్లి ఖిల్లా, రాఘవయ్య పార్క్, అజిత్ సింగ్ నగర్ పార్క్, కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో, గాంధీజీ మహిళా కళాశాల, కే.బి.న్. కళాశాల, అప్సర థియేటర్, పండిట్ నెహ్రూ బస్సు స్టేషన్, రైల్వే మిక్సడ్ హైస్కూల్, రాజీవ్ గాంధీ పార్క్, ఏ.కే.టి.పి.యమ్.స్కూల్, మరియు ఎస్.ఆర్.ఆర్. కళాశాల, సమీపాలలో మహిళలను ఈవ్‌టీజ్ చేస్తున్న 262 మంది ఈవ్‌టీజర్లను పట్టుకోవడం జరిగింది.

**వీరిలో:-**

- ✯ మైనరలు-42 మంది,
- ✯ విధ్యార్థులు-111 మంది,
- ✯ ప్రవేటు ఉద్యోగులు, బిసినెస్ చేసుకునే వారు 23 మంది
- ✯ రోజువారి కూలిపనులు చేసుకునేవారు 128 మంది ఉన్నారు.

**వివిధ ప్రదేశాలు:-**

- ✯ పార్క్‌ల వద్ద -82
- ✯ బస్టాప్‌ల వద్ద -26
- ✯ కళాశాలల వద్ద -29
- ✯ సినిమా థియేటర్స్ వద్ద -09
- ✯ పబ్లిక్ ప్రదేశాల వద్ద -116

ప్రస్తుతం అదుపులోనికి తీసుకున్న ఈవ్‌టీజర్లలో 200 మంది వరకు ఈవ్‌టీజర్లకు శ్రీమతి చెన్నుపాటి విద్యా, వాసవ్య మహిళా మండలి సభ్యులు శ్రీమతి సుహాసిని దేవి, శ్రీమతి

**(మిగతా....2వ పేజిలో...)**

వేమూరి సత్యవతి, శ్రీమతి కె.విజయ, శ్రీమతి కె.పుష్యరాగం, శ్రీమతి కె.మణి గార్లతో స్త్రీ యొక్క ఔనత్యం గురించి, ఈవ్‌టీజింగ్ చేయడం వలన జరిగే నష్టాల గురించి మరియు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

ఇందులో బాగంగా నిన్న అనగా ది.07.04.2017న కూడా పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో, కేర్ అండ్ షేర్ స్కూల్ వద్ద, తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న బస్టాప్‌లో మరియు చుట్టుగుంట బస్టాప్‌లో మహిళలను ఈవ్‌టీజ్ చేస్తున్న 12 మందిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది. వారికి కూడా కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది.

పత్రికాముఖంగా తెలియపరిచేది ఏమనగా సెక్సువల్ హెరాస్మెంట్ ఇన్ వర్కింగ్ ప్లేస్ యాక్ట్ 2013 ప్రకారం, ప్రతి కాలేజీ, ఇన్స్టిట్యూట్, హోటల్, రెస్టారెంట్లు మరియు ఏ ఇతర సంస్థలో నైన 10 అంతకంటే ఎక్కువ మహిళలు పని చేసే చోట తప్పనిసరగా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఉండాలి. అదే క్రమంలో విజయవాడ నగరంలోని ఇన్స్టిట్యూట్‌లు, కళాశాలలు మరియు పాఠశాలలు సుమారు 100 వరకు ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీని ఏర్పాటు చేసుకోవల్సిందిగా అవగాహక కల్పించడం జరిగింది.

--- xx ---